# ప్రాప్తం

న్యూజెర్సీ కళాసమితి, ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక సంయుక్త



ఆరోగ్యంగా వున్న మనుషుల్లో జీవశక్తి నశించిపోయింది. దీంతో డాక్టర్‌ని మార్చడం మళ్లీ టెస్టులు... మందులు ...

"కిషోర్! నీతో కొంచెం మాట్లాడాలి"

వెళ్ళిపోతున్న కిషోర్ చంద్రశేఖర్ సార్ మాటలు విని ఆగాడు. ఎదురు కుర్చీలో కూర్చున్నాడు.

"మీరు ఫ్రీనేగా...లేకపోతే కాసేపు ఆగిరండి..."

"చెప్పండి సార్!"

"ఏంటి...మీరు ఈ మధ్య బాగా మూసుకుపోతున్నారు."

"అంటే..."

"అదే..తగ్గిపోతున్నారు.."

"మీరనేది..."

"ఆ! మీవెయిట్ చూసుకున్నారా? "

"లేదు..కాని యాభైఅయిదు కేజీలు వుండవచ్చు.."

"ఓ నెల రోజుల్లో కనీసం ఓ ఐదు కేజీలు బరువు తగ్గి వుంటారు. ఆఫీసులో పని ఎక్కువగానే వుంది..అఫ్‌కోర్స్.. కానీ కారణం అది కాదనుకుంటాను చంద్రశేఖర్ అడిగాడు.

"వస్తాను సారు..కష్టమర్ వెయిట్ చేస్తున్నారు." తప్పించుకోబోయాడు.

"చూడండి కిషోర్..మీకేమన్నా పర్సనల్ ప్రాబ్లం వుండి మీ అంతట మీరు సాల్వ్ చేసుకోలేక పోతే..నా సలహా కాని సహాయంకానీ కోరుకునేటట్లయితే..నేను రెడిగా వున్నాను." చెప్పాడు చంద్రశేఖర్.

"ఓ.కే సార్! థాంక్యూ!" వచ్చేశాడు



– కె. విశాల

**ఓ నెల రోజుల్లో కనీసం ఓ ఐదు కేజీల బరువు తగ్గి వుంటారు. ఆఫీసులో పని ఎక్కువగానే వుంది. అఫ్‌కోర్స్... కానీ కారణం అది కాదనుకుంటాను చంద్రశేఖర్ అడిగాడు.**

కిషోర్. [illegible] కిషోర్ అంటే ఓ కవిత్వం పెట్టవాడు కాని [illegible] కాబట్టి అతను [illegible] లక్ష్మింపకం మొదలుపెట్టింది.

అక్షింతలు ... కిషోర్ వున్న కాలనీలో శశిధర్ అద్భుతంగా నామకరణ మహోత్సవాలు జరిపాడు. బాబుకి శ్రీకర్ అని పెట్టారు.

కిషోర్ భార్య కిరణ్మయి బాబుని ఎత్తుకోబోతే శశిధర్ భార్య వాడికి బాబుని గబుక్కున దూరంగా తీసుకుని పోయింది. అర్థం చేసుకున్న కిరణ్మయి..ఇంటికి వచ్చి ఆరాత్రి నిద్రపోలేదు, కిషోర్ కూడా నిద్రపోనివ్వలేదు.

కష్టాలు మొదలయ్యాయి కిషోర్‌కు.

వాళ్ళకు పెళ్ళయి ఎన్నేళ్ళయింది–ఏ ఇంటకు ఎప్పుడు పెళ్ళయింది–వాళ్ళకి పిల్లలు ఎప్పుడు పుట్టారు–అని విషయ సేకరణ మొదలెట్టింది..అటు ఏడు తరాలు ఇటు ఏడు తరాలలో ఎవరికి పిల్లలు పుట్టలేదో అని పట్టుదలగా అన్వేషించింది.

"మనకు తప్ప అందరికీ పుట్టారు అంటే లోపం నీలో గాని..నాలో గాని వుండాల గాని..వంశం మొత్తంగాదు" వివరించాడు కిషోర్.

ఆమె మనస్సులో ... చెప్పింది. నాకు, నాకూ ... మీకు ... జరిగాయి. పేరంటాలకు, పెళ్ళిళ్ళకి ఎక్కడా పిలవకు–కానీ నేను అక్కడ్కి వెళ్ళే ... పోవటం లేదు, పెళ్ళయి ఏళ్ళైనా ఒక్క కాయ కాయలేదని ఎగతాళి చేసే వాళ్ళే! ఏడ్చేసింది.

"అఫ్‌కోర్స్, కానీ సంతానం అన్నది భగవంతుడు ఇవ్వాల్సిన వరం, మనం అనుకుంటే పుట్టరు" గంభీరంగా చెప్పాడు.

"మీది మరీ చాదస్తం..ఈ కాలంలో ఇలాంటి జవాబులు వింటే నవ్వుతారు అంటున్నా" ఖండించింది.

ఆహా ఊళ్ళో వున్న గైనకాలజిస్టులని సంప్రదించారు. వాళ్ళు టెస్టులని..కష్టులు వదలించారు. కొన్ని ఖరీదైన మందులు రాశారు. అవి వాడితే కొన్ని రోగాలు వచ్చాయి.

ఆరోగ్యంగా వున్న మనుష్యుల్లో జీవశక్తి నశించిపోయింది. దాంతో డాక్టర్‌ని మార్చడం–మళ్ళీ టెస్టులు, మందులు.

డి అండ్ సీ చేయించుకుంది కాని కిరణ్మయి బాధయింది. దానికి దీనికి సంబంధం లేదన్నారు డాక్టర్లు.

కిషోర్ ఆరోజు ఇంటికి వచ్చేసరికి కిరణ్మయి మొహం వెలిగిపోతున్నది.

ఏమండీ! ఈ ప్రకటన చూశారా! సంతానం లేని వారికి శుభవార్త! పిల్లలు గ్యారంటీ! కోర్సు పెద్ద ఖరీదైనది కాదుట! ఓ పత్రికా ప్రకటన చూపించింది.

"ఆహా! అల్లోపతి అయింది. ఇప్పుడు

హోమియోపతికి వచ్చావా!" అన్నాడు.

"ఏదో పతి..మనకి కావలసినది పిల్లలు." అదేం ఖర్మమో కానీ చిన్న నాటి జబ్బులు తిరగబడ్డాయి వాటికి మళ్ళీ ఇంగ్లీషు మందులిప్పిస్తే ఆయన నాటు వైద్యం ఎందుకు వాడారని కసురుకున్నాడు.

ఇంకో రోజు పేపర్లో ఫలానా సంతాన వైద్యులు క్యాంపుమీద వచ్చారని కని పించింది. ఇంక పోయే దాకా ఆమె ప్రాణం తీసింది. కష్టపడి అతని లాడ్జిరూమ్ వెతుక్కుంటూ వెళితే, ఆయన రిపోర్టులు చూడకుండా.. నాడి చూశారు. "మీకు సంతానం గ్యారంటీ..మూడు నెలలు మందివ్వాలి, నెలకు పది హేను వందలు నాఫీజు.. మందులఖర్చు" అని తేల్చిచెప్పాడు.

"గ్యారంటి అంటే..డబ్బు వాపస్సా" అడిగాడు.

"లేదు..సగం వాపస్సు..పుడితే రెట్టిం పుయివ్వరుగా, దీంతోనే సరిపెట్టుకుం టారుగా.." నవ్వాడు.

పిల్లలు కూడా ఖరీదైనవన్నమాట అను కుని అవి వాడడం మొదలు పెట్టారు.

నెలరోజుల్లో టైలర్ కొలతలు పూర్తిగా మారిపోయాయి. మూడు నెలల తర్వాత సంతానం కలగలేదు. కానీ..బరువు ఎలా తగ్గాలన్న సమస్య చుట్టుకుంది ఇద్దరికీ.

ఒబేసిటి క్లినిక్‌లకు తిరిగినా..ఆరు నెలలు గడచినా ఉపయోగంలేదు.

"కిషోర్ ఈ మధ్య నీ వర్క్‌లో తప్పులు దొర్లుతున్నాయ్ ఎనీ ప్రాబ్లమ్" చంద్రశేఖర్.

"వున్నా..తీర్చేవాళ్ళు ఎవరు? డీలాప



డిపోయాడు కిషోర్."

"ఎందుకలా అనుకుంటావు చేతనైన సహాయం చేస్తాం" చెప్పాడు.

కిషోర్ తన సమస్య వివరించాడు.

"సిల్లీ! హైదరాబాద్‌లోని సంతాన సాఫల్య కేంద్రాలు కొల్లలున్నాయి..మీరు ఇంకా చిన్నవారు, వయసు మించి పోలేదు..ధైర్యం చెప్పాడు చంద్రశేఖర్.

కిషోర్ మాటవిని కిరణ్మయి ఈ మందులు తినితిని విసుగెస్తుంది. లేక పోతే పిల్లలు లేరు, ఒకటే బాధ డాక్టర్ దగ్గరికి పోతే అన్నీ సమస్యలే..భయప డుతూ చెప్పింది.

"కిరణ్! ఈ ఒక్కసారి ట్రైచేద్దాం.. ఆతర్వాత భగవంతుని దయ, మన ప్రాప్తం" చెప్పాడు.

హైద్రాబాద్ చేరుకుని-వారంరోజులు తిష్టవేసి మళ్ళీ టెస్టులు చేయించుకు న్నారు. ఏదో ట్యూబ్‌లు మూసుకు పోయాయని ఆపరేషన్ చేయాలన్నారు. కిషోర్‌కు కూడా మందులిచ్చారు..ఆ ఖర్చు చూస్తే గుండె పగిలి పోయింది యిద్దరికీ.

ఓ ఆరునెలలు ఉత్సాంగా ఆశతో మందులు వాడుతూ బ్రతికేశారు..చివ రకు మళ్ళీ మామూలే! "కిషోర్! ఈ రోజు మా ఇంట్లో చిన్న పార్టీ యిస్తు న్నాను మీ మిసెస్‌ను తీసుకుని మీరు రావాలి" చంద్రశేఖర్ ఆహ్వానించాడు.

"మాఆవిడకు ఇలాంటివి ఇష్టంవుం డవు సార్..వేవస్తాములేండి." కిషోర్ చెప్పాడు.

"అదేంటి పరాయి వాళ్ళెవరూ లేరు వెరీ లిమిటడ్ సర్కిల్..చెప్పాడు చంద్ర శేఖర్."

ఆయన చెప్పినట్లు వెన్నెల్లో డాబాపైన బఫే మీల్స్ ఎవరికి వాళ్ళు కావాలసి నవి వడ్డించుకుని కబుర్లు చెప్పుకుంటూ తినడం! తమాషాగా వుంది.

ఫ్రెండ్స్..వచ్చేనెల నేను ట్రాన్స్‌ఫర్ అయివెళ్ళిపోతున్నానని..మనం మళ్ళీ కలుస్తామో లేదోనని ఈ పార్టీ అని చెప్పి అందరినీ పరిచయం చేశాడు. చంద్రశేఖర్ కొడుకు నేను ఫోటోలు తీస్తానని..కెమారాతో అందరినీ మంచో పెట్టి కూర్చోపెట్టి ఫోటో తీశాడు.

తర్వాత కబుర్లలో పిల్లలని పెళ్ళయి ఎన్నేళ్ళయిందని అనడంతో కిరణ్మయి నిలవలేకపోయింది.

చంద్రశేఖర్ భార్య బిందు కిరణ్మ యిని ఇల్లు చూపిస్తానని లోపలికి తీసుకెళ్ళింది.

చంద్రశేఖర్, కిషోర్ కూడా లోపలికి వచ్చారు. కబుర్లలో వాళ్ళు వుండగా చంద్రశేఖర్ అడిగారు.

"మీకు ఒక నిజం చెబితే నమ్ము తారా"! 'ఏం నిజం ?' కుతూహలంగా అడిగింది.

"మీలాగే మాకు ఎంతో కాలానికి పిల్లలు కలుగలేదు. ఒక అనాథశ్రమం నుండి పెంచుకున్నాం బాబుని.

కిషోర్, కిరణ్మయి అపనమ్మకంగా చూశారు.

"ఏం నమ్మకం లేదా! అయినా ఫర్వాలేదు..అది నిజం. మనం ధరించే దుస్తులు మనం తయారుచేయం, మనం కుట్టుకోం..మనం నివసించే ఇల్లు మనం కట్టుకోలేం..ఎంతో మంది సహాయం చేయాలి..కానీ ఆదుస్తులు ధరించి మురిసిపోతాం..ఇల్లు నాదని గర్వంగా చెబుతాం. నివసించడానికి గర్వపడతాం. అవును!" వివరించారు చంద్రశేఖర్.

"కానీ పిల్లలు మాత్రం మనకి మాత్రమే పుట్టాలని మనం కంటేనే మన స్వంత బిడ్డలమకుంటాం. ఎవ రినైనా దత్తత తీసుకోవడానికి మన సంస్కారం ఒప్పుకోదు. ఆలా చేశారని తెలిస్తే వారిని మరింత మాటలతో హింసిస్తాం.. అలా చేశానని చెప్పుకోలేక బాధపడతాం." హిమబిందు వివరిం చింది.

"చూడు! కిషోర్ పిల్లలు లేరని బాధపడే కంటే వైద్యాలని, మందు లని డబ్బు, కాలం వేస్టు చేసేకంటే ధైర్యం చేసి ఒక చిన్నారికి తల్లిదం డ్రుల ప్రేమ, ఆత్మీయత అనురాగం పూర్తిగా అందించవచ్చుకదా! 'ఏతీగ పూవు' అయినా అందమైనదే! చేర దీసి నీరుపోసి చిగురింప చేయవచ్చు కాదంటారా? ప్రశ్నించాడు చంద్రశేఖర్ కిషోర్, కిరణ్మయి నివ్వెరపోయారు.




